# ఝెండా ఊంచా రహే హమారా!

"ఉషాపూర్వ"
దాసరి అమరేంద్ర

"ఎవడయ్యా... ఆ చెట్టు కింద ప్లీడరూ!"

లోపల మొరటుగా మోగింది ఎమ్ పి శంకర్రావ్‌గారి గొంతు.

శ్రీహరి ఉలిక్కిపడ్డాడు. మొహం కందగడ్డయింది. మనసు కుంపటి మీద అన్నం గిన్నెలా కుతకుతలాడింది. విసురుగా ఏదో అనబోయి తమాయించుకొన్నాడు.

లోపలి గదిలోంచి హాల్లోకొచ్చాడు సుబ్బారాయుడు.

"ఒప్పుకోవడంకాదండీ! ఓసారి తానెగరేసిన జెండాని దించే ప్రసక్తేలేదంటున్నారు."

శ్రీహరి చెంగ్రలావూ మొహామొహాలు చూసుకొన్నారు. ఇద్దరూ కలసి సుబ్బారాయుడి మొహంలోకి పరకాయించారు. ఏభావమూ చదవలేకపోయారు.


"మరి మీరేమంటారూ? సాయంకాలంనుంచీ మనం శ్రీహరిగారిని మధ్యవర్తిగా చేసుకొని సాగించిన మంతనాలన్నీ మంటగలసిపోయినట్టేనా?" బిక్కుబిక్కుమంటూనే కొంచెం చిరాగ్గా అడిగాడు చెంగ్రలావు.

"నాదేముందండీ! నిమిత్తమాత్రుడ్ని మధ్యలో ఎమ్.పి. గారి ప్రసక్తిలేకపోతే మనవూమనవూ ఏదో ఒక ఒప్పందానికి వచ్చే వీలుండేది. మరి ఆయనే ఆమాట అన్నాక ఇహ మీరూ నేనూ చేసే దేవుందీ" లౌక్యం ప్రదర్శించాడు సుబ్బారాయుడు.

ఒళ్లు మండిపోయింది చెంగ్రలావుకి "నా స్థలంలో జెండాలూ గిండాలూ ఎగరేసి, రాజకీయాలు సాగించి, చేయాల్సిందంతా చేసి ఇపుడు మనం చేసేదేవుందీ అంటావేమిటయ్యా? ఏమిటా అతి తెలివీ?" అక్కసు వెళ్లబోసాడు. అయినా ఎమ్.పి. గారికి వినపడకుండా గొంతు తగ్గించడం మరచిపోలేదు!

గుర్రమెక్కి తూగుతోన్న ఎమ్.పి. గారు అట్నించటే కలల లోకంలోకి జారిపోయి నట్టున్నారు. పక్కగదిలో సందడి లేదు. దీపంకూడా ఆర్పేసివుంది.

చెంగ్రలావు దిగులుగా, కసిగా ఆ ట్రావెలర్స్ బంగళా ముందు వరండాలో గుండ్రని గాజు మేజామీదున్న జానీవాకర్నీ, ఖాళీగ్లాసుల్నీ, సోడాసీసాల్నీ, జీడిపప్పు పళ్లేలనూ చూసాడు. ఆపార్టీకయిన ఖర్చు కూడా గంగలోకలసిపోయింది గదా అన్న భావన శీతాకాలపు చలిగాలిలా అతని మనసును కోతపెట్టసాగింది. తన జాగాను ఆక్రమించి జెండాలు పాతి తనతోనే బంతాట



ఆధునిక భారతదేశపు సర్వలక్షణాలనూ తమదైన పరిధిలో స్థాయిలో అతి సులభంగా ఆకళించుకొన్న చింతలపల్లి వాసులు సమస్యను కులప్రాతి పదికమీదా, మతప్రాతిపదికమీదా, ప్రాంతీయప్రాతిపదిక మీదా వికృతీకరించి వికటింపజేయడంలో విజయవాదులయ్యారు!

ఆడుతోన్న సుబ్బారాయుడూ శంకర్రావులంటే పీకల్దాకా కోపమొచ్చినా అది బయటకు చెప్పాలంటే బెరుకూ... భయం!

అంతా ఆ టీబీ బయటబడ్డారు. పది దాటేసింది. పల్లెటూరవడంవల్ల అదే అర్థరాత్రిలా అనిపిచ్చేస్తోంది. మాటామంతీ లేకుండా శవదహనంచేసొచ్చినవాళ్లలా అర మైలు దూరానవున్న ఊరివేపు సాగారంతా.

* * *


క్రిష్ణా గోదావరీ జిల్లాల సరిహద్దులో వున్న మేజర్‌గ్రామం చింతలవల్లి.

అటు బందరుకూ ఇటు గుడివాడకూ సమానదూరంలోవుంది. ఆ పట్నాలంత ప్రముఖం గాకపోయినా మొత్తానికి చుట్టుపక్కల ఏభై అరవై గ్రామాలకు కేంద్రం చింతలవల్లి. ఏభైలలో పంచాయితీరాజ్ పథకంక్రింద బ్లాక్‌లు ఏర్పడినపుడు అది బ్లాక్ కేంద్రమయింది. ఆ పథకంలో జరిగిన సాంస్కృతిక విద్యాకార్యక్రమాలకు కేంద్రమయింది. నాగరికత నేర్పింది. బస్సూ కరెంటూ ఫోనూ ఆ ప్రాంతంలో ముందా ఊరికే వచ్చాయి. సొతంత్రం వచ్చిన తర్వాత జరిగిన గ్రామాభ్యుదయం ఎంతో కొంత ప్రతిఫలించింది చింతలవల్లిలోనే.

సుబ్బారాయుడు ఆ ఊరిమోతుబరి. నలభైనాలుగేళ్లు. చిన్నప్పట్నించీ ఊళ్లో జరుగుతోన్న అనేకానేక కార్యక్రమాలకు ప్రత్యక్షసాక్షి. చదువంతగా ఒంటబట్టలేదు. హైస్కూలు ముగించి అటుసొంతభూములను సాగుచేసుకోవడమూ ఇటు ఊళ్లో వ్యవహారాల్లో తలదూర్చడమూ... సవ్యసాచిలా నేర్చేసుకొన్నాడు. రాజకీయాలంటే స్వతఃసిద్ధమైన ఆసక్తివుంది. అరవైలలోవామపక్షాలు బలంగా వున్నపుడు దానికి తనయువకరక్తాన్ని జోడించి నినాదాల రాజకీయాల్లో ఈదులాడాడు. డెబ్భైలలో ఇందిరా ప్రభంజనం బలంగా వీచినపుడు ఆగాల్లోకొట్టుకెళ్లాడు. డెబ్భై ఏడులో జనతా పార్టీ పదవికొచ్చినపుడు ఆ దారిని నాగలిమోసాడు. ఎనభైమూడులో అన్నగారి సైకిలు తీసుకుని దేశమంతా కలదిరిగాడు. ప్రస్తుతం మళ్ళీ హస్తం వాస్తవానికే తలవొగ్గాడు.

పాతికేళ్ల రాజకీయాల సాహచర్యం -సుబ్బారాయుడికి ఎంతోకొంత లోకానుభవాన్నీ లౌక్యాన్నీ నేర్పింది. రాజకీయాల్లో మనగడకు దుండగీడుతనం అవసరమనుకొన్నాడు. నేర్చుకొన్నాడు. ఆ బలాల పునాదితో మండలాధ్యక్షుడిగా నిలదొక్కుకోగలిగాడు.


చెంగ్రలావు ఆ వూరుకు పరదేశి. ఖమ్మం ప్రాంతాలనుంచి పాతికేళ్లక్రితం పదహారేళ్ల వయసులోఎలాగో గాలికి కొట్టుకొచ్చి చింతలవల్లిలో వాలాడు. దినదిన ప్రవర్థమానమవుతోన్న ఆ ఊళ్లో తన భవిష్యత్తు బంగారు పూవుల పూయగలదని సరిగ్గానే ఊహించాడు. లంగరు దించాడు. అప్పుడప్పుడే రూపుదిద్దుకొంటోన్న మార్కెట్ సెంటర్లో ఓ చిన్న దుకాణం తెరిచాడు.



కాస్తో కూస్తో విద్యాగంధం వున్నవాడవడంతో ఊళ్లో వాళ్లకు కొత్తకొత్త రుచులు చవిచూపించాడు. పట్నాల్లోగానీ వాడని వాసన నూనెలనీ, ఫేసుపౌడర్లనీ సినిమా తారల పబ్బులనీ ఊళ్లోవాళ్లకు పరిచయం చేసాడు. ఊరివాళ్ల నమ్మకం సంపాదించాడు. అతను పట్టిందల్లా బంగారం కాసాగింది. మెల్లగా అటూ ఇటూ అనేక దుకాణాలు వెలిసినా ఖంగుదినకుండా ఊళ్లో తన దుకాణానికున్న ప్రత్యేకస్థానాన్ని పదిలంగా కాపాడుకోగలిగాడు. చిన్నదుకాణం స్థానంలో పక్కా భవనం వేసాడు. చిన్న చిన్న బడ్డీ హోటళ్ల నోళ్లల్లో మట్టిగొడుతూ తన సత్కార్ హోటలు ఆరంభించాడు. చిరంజీవీ వెంకటేష్‌ల కోసం బందరూ గుడివాడలు వెళ్లాల్సిన ఆగత్యంలేకుండా

ఊళ్లో వాళ్ల సౌకర్యార్థం ముందు పెంటు హాలూ, ఆమధ్యన పర్మనెంటు టాకీసూ కట్టేసాడు. రొయ్యల పెంపకం లాభసాటిగావుందని విని ఇప్పుడు అటూ ఓ చెయ్యి వేసాడు. రామాలయం పక్కన పాతికసెంట్ల స్థలం ఖాళీగావుంటే షాపింగ్ కాంప్లెక్స్ కడదామని ఆమధ్య కొనేసాడు.

తనతోటి వయస్సువాడు, ఎక్కడో ఖమ్మంనుంచి కట్టుగుడ్డలతో వచ్చి చేరినవాడు తన కళ్లముందే పెరిగి లక్షల్లో మునిగితేలడం సుబ్బారాయుడి కడుపుమండించింది. చెంగ్రలావు అక్కడితో ఆగకుండా ఈనాటి రాజకీయాల ఆనవాయితీ ప్రకారం ఊళ్లో తన పార్టీలోనే తనకు పోటీగా బలాలను సమీకరిస్తోన్న సుందర్రావుతో చెలిమిచేసి సఖ్యంగా ఉండటం సుబ్బారాయుడ్ని కల్లు తాగినిప్పుతొక్కిన క్రోతిని చేసింది. ఏదో




ఒకటి చేసేవరకూ నిద్రపట్టదనిపించింది. ఊళ్లో చెంగ్రలావు ప్రభ అలా వెలిగిపోతూ వుండటం తన తలకుతానే కొరివిపెట్టుకొని చూస్తూవుండిపోవడం లాంటిదనిపించింది.

గిల్లికజ్జాలేవదీసాడు.

గుడిపక్కన చెంగ్రలావుకొన్నది పాతిక సెంట్లయితే కంచెగట్టి ఆక్రమించింది ఇరవై ఆరు సెంట్లు అన్న వివాదం రేపాడు. స్థానిక సబ్ ఇన్స్పెక్టరూ, సబ్‌రిజిస్ట్రారు చెంగ్రలావు స్థానికుడనీ, మండలాధ్యక్షుడనీ, పార్టీనాయకుడనీ - అతనికే వంతపాడారు.

వివాదం చిలికి చిలికి గాలివాన అయింది. కలహాలంటే వెదికోసుకొనే నారదుని వారసులకు కొదవలేని ఆ ఊళ్లో మనుషులు ఆవివాదంలోని నిజానిజాలను తక్కువగానూ ఆ గిల్లికజ్జాలోని మజాను ఎక్కువగానూ పట్టించుకోవడం మొదలెట్టారు. ఆధునిక భారతదేశపు సర్వలక్షణాలనూ తమదైన పరిధిలో స్థాయిలో అతి సులభంగా ఆకలింపుచేసుకొన్న చింతలవల్లి వాసులు సమస్యను కులప్రాతిపదికమీదా, మతప్రాతిపదికమీదా, ప్రాంతీయ ప్రాతిపదికమీదా విశ్లేషీకరించి వికటింపజేయడంలో విజయవాదులయ్యారు!

సుబ్బారాయుడి పథకం పారి ఊరు రెండుగా చీలిపోయింది.

అప్పుడు కొట్టాడు సుబ్బారాయుడు అసలైన దెబ్బ, విషయాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎగద్రోసాడు!

* * *

పూర్వాశ్రమంలో, బందరుకు దక్షిణాన హంసలదీవి దగ్గరి స్వగ్రామంలో, సోడాలు అమ్ముకొన్న శంకర్రావుకు ముందూ వెనకా ఎవరూలేరు. తాడూబొంగరంలేని స్థితిలో తెగినపటంలా బందరు వచ్చిచేరాడు.

బస్టాండులో మూటలు మోసాడు సినిమాహాళ్లదగ్గిర టికెట్లు బ్లాకులో అమ్మాడు. చివరికో సినిమాహాలు ఆవరణలో ఓ కిళ్లీకొట్టు పెట్టుకోగలిగాడు.

చదువూ ఆస్తీ లేకపోయినా సత్తా వున్న మనిషి. దయాదాక్షిణ్యాలు తెలియకపోయినా నిండుగా గుండెధైర్యమున్న మనిషి. తెగింపు ఉంది. చొరవ ఉంది. మొరటుదనాన్ని అవసరమయినపుడు కప్పిపెట్టుకోగల లౌక్యం ఉంది.

బస్‌స్టాండ్ కూలీలనూ, సోడాలవాళ్లనూ, రిక్షావాళ్లనూ, హోటలు వర్కర్లనూ, కిళ్లీకొట్లవాళ్లనూ కూడగట్టుకొని సంఘాలు స్థాపించాడు. సగం నిజాయితీతోనూ, సగం సొంతలాభంతోనూ వాళ్లందరి హక్కుల కోసం పోరాటాలు ఆరంభించాడు. విపరీతంగా శ్రమించాడు. అవసరమైతే దౌర్జన్యానికీ రౌడీయిజానికీ వెనుదీయలేదు. లోకాన్నిచూసి భయపడటం మానేసాడు. పోలీసుల్ని చూసి గుండెజారడం ఆగిపోయింది. ఆఫీసర్లను చూసి చేతులు నలుపుకోవడం కట్టిపెట్టాడు.

పాతికేళ్లునిండేలోగా బందరు పట్టనంత పెద్దమనిషిగా ఎదిగాడు. స్థానిక అధికారులకూ, నాయకులకూ లొంగడంమాట అటుంచి వాళ్లందరినీ తన అడుపాజ్ఞలలో ఉంచుకోదగ్గ స్థాయికి ఎదిగాడు. మొరటుదనమూ, రౌడీయిజమూ అయితే పోలీసులాటీలకు లొంగేదేమోగానీ దానికితోడు తెలివీ తెగింపూ, పెద్దమనిషిగా ప్రవర్తించగలనేర్పూ ఉండటంలో అందరికన్నా ఎగువన నిలబడగలిగాడు. దాంతో శంకర్రావంటే ప్రజలకు భయమూ, భక్తీ, కాస్తంత విశ్వాసం కలిగాయి.

ఓసారి అల్లాంటి స్థాయికి ఎదిగిన తర్వాత మున్సిపల్ కౌన్సిలరావడం, పార్టీ ప్రముఖుడవటం, ఎమ్మెల్లే అవడం అతిసహజంగా జరిగిపోయే పనులు. నలభై ఏళ్లు నిండకుండానే ఎమ్ పీ అయిపోయాడు. బందరునుంచి హైదరాబాదుకూ, ఆపైన దేశరాజధాని ఢిల్లీకి ఎగబాకిన యువనేత హోదాలో త్వరలో ఓ చిరుమంత్రిగా అవతారం దాల్చడం అతడి ప్రణాళికలోని మరుసటి అంశం. అందుకు జరుగుతోన్న జాప్యం గురించి కించిత్తులసహనం వుంది.

అల్లాంటి శంకర్రావును, ఆశ్రయించాడు, సుబ్బారాయుడు. చెంగ్రలావు కథ చెప్పాడు. బయుట, వాడు తన ఇలాకాలో ఇలా పాతుకు పోవడం తనకూ వచ్చులేదన్నాడు శంకర్రావు.

పాతికా-ఇరవయ్యారు వివాదం వివరించాడు సుబ్బారాయుడు. అదిపాతికా? ఇరవయ్యారా? అన్న విషయం అంత ముఖ్యం గాదనేసాడు శంకర్రావు.

చింతలవల్లి చుట్టుపక్కల గత రెండునెలలుగా నెలకొనివున్న అనిశ్చిత ఆందోళనకర పరిస్థితులు వివరించాడు సుబ్బారాయుడు. అంతా మన మంచికే గదా అన్నాడు శంకర్రావు.

ఆ వివాదాస్పద సెంటు స్థలంలో ఓ అతిచక్కని జాతీయజెండాను ప్రతిష్ఠానంచేసి ఆగష్టుపదిహేనున శంకర్రావుతో ఎగరేయించి దాన్ని జాతికి అంకితం చేయాలని ఉందన్నాడు సుబ్బారాయుడు.

'సాగిపో... మరిక ఆలోచించక' అని వెన్నుతట్టాడు శంకర్రావు.

అగష్టు పద్నాలుగున, రాత్రికిరాత్రి, తన స్వాతంత్ర్యం కోల్పోయిందా సెంటు స్థలం.

ఆఘమేఘాలపై కట్టిన అతి చక్కని వేదిక మీద (అటు భగత్సింగు, ఇటు గాంధీ, మూడోమొహం నెహ్రూ, నాలుగు ఇందిరమ్మా!) గుడిలోని ధ్వజస్థంభం కన్నా ఎత్తైన జండాకర్ర మీద (దాన్ని హైదరాబాద్‌నుంచి ప్రత్యేకంగా తెప్పించారు) మూడువన్నెల జండాను ముచ్చటగా ఎగరేసి, వందనం చేసి, దాన్ని జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు శంకర్రావు.

జనాలంతా చప్పట్లు కొట్టారు. తగాదా సంగతెలావున్నా జాతికి అంకితమైన జెండా వున్న స్థలం గురించి ఇహ తర్జన భర్జనలు అనవసరం అన్నారు గుండెల నిండా దేశభక్తినిండిన ఉదార వాదులు. పరాయి వాళ్ల స్థలాన్ని జాతికి అంకితం చేయడమేమిటన్న అనుమానం కలిగింది కొంతమంది నిత్యశంకితులకు. అయినా గాలి ఎటువీస్తోందో గమనించి గమ్మునుండిపోయారు!

* * *

చెంగల్రావుకదో జీవన్మరణ సమస్యయి కూర్చుంది!

అహం దెబ్బతింది. ధనబలంతో తనకా చుట్టుపక్కల ఎవరూ సాటిరారని తెలుసు. నెల్లూరు సేఠ్‌లకూ, హైదరాబాద్ మార్వాడీలకూ రాత్రికి రాత్రి లక్షలకు లక్షలు అప్పు పెట్టగల స్తోమతు ఉన్న తనకు తన సొంత ఊళ్లోనే అంతటి అవమానం జరగడం భరించలేకపోయాడు.

అయినా ధనబలమున్నంతగా గుండె బలంలేదు చెంగల్రావుకు. పైకి గంభీరంగా కనిపించినా అదంతా మేకపోతుధోరణే... మహా అయితే సుబ్బారాయుడులాంటి వాళ్ల దగ్గర తన పట్టుచూపించగలడేమోగానీ లబ్ధప్రతిష్టులయిన శంకర్రావులంటే అతనికి జన్మసిద్ధమైన బెదురు.

మింగాలేని కక్కాలేని సందిగ్ధావస్థలో పడిపోయాడు చెంగల్రావు.

అల్లాంటి పరిస్థితుల్లో గల్ఫ్‌లోంచి ఊళ్లోకి దిగాడు శ్రీహరి.

గల్ఫ్‌నుంచి దిగాడన్న మాటేగానీ శ్రీహరి నిఖార్సయిన చింతలవల్లి వాస్తవ్యుడే!

చిన్నపుడే తండ్రిపోయాడు. నలుగురు అక్కచెల్లెళ్ల మధ్య ఒకే మగనలుసు. లోకమెరిగి వెళ్లిపోయిన తండ్రి కట్టుకుపోలేనంత స్థిరచర ఆస్తులను మిగిల్చి మరీ వెళ్లాడు. తల్లి సమర్థురాలవడంతో ఆ ఆస్తిని కాపాడుకొని ఆడపిల్లల పెళ్లిళ్లు చేసేసింది. మగమహారాజు శ్రీహరి ఓ మైనరు బాబులా పెరిగాడు!

ఊళ్లో హైస్కూలు నచ్చలేదంటే శ్రీహరిని బందరు స్కూల్లో చదివించింది వాళ్లమ్మ. అక్కడి కాలేజీ నచ్చలేదంటే విజయవాడ లయోలాలో డిగ్రీ చేయించింది. హైదరాబాదువెళ్లి లా చదువుతానంటే ఈ రోజుల్లో అదే చదువూ అని అడ్డంబడకుండా ఊ కొట్టింది.

శ్రీహరి లా ముగించి మళ్లీ చింతలవల్లి చేరాడు. ఓ మారుతీ, ఓ ఏసీ (ఈ ఇలాకా అంతటికీ ఏసీ ఉన్న ఇల్లా ఒక్కటే!) ఓ డాబా, ఓ చక్కని తోటా, బందర్లో కులాసాగా ప్రాక్టీసూ, డబ్బుల కిబ్బంది లేని ఆర్థిక పరిస్థితీ... అంచేత అడ్డమైన కేసులూ చేపట్టి వానాగడ్డీ తినాల్సిన అవసరం కలగనేలేదు శ్రీహరికి


మంచి లాయరని పేరు తెచ్చుకొన్నాడు. అల్లాంటి స్థితిలో సౌదీ అరేబియాలో ఓ సెక్యూరిటీ కంపెనీలో ఉన్నత పదవికోసం వెళ్లిన లయోలా రోజులనాటి మిత్రుడు మా కంపెనీకి లా ఆఫీసరుగా వుందువుగాని రావోయ్ అని పిలిచాడు. ఆ అనుభవమూ చవిచూద్దాం అని శ్రీహరి వెళ్లిపోయాడు. అయిదేళ్లు పనిచేసి మొయ్యలేనంత డబ్బునూ కాస్తంత విశాలమైన మనస్సునూ సంపాదించి మళ్లీ సొంత ఊరి మీదకు గాలి మళ్లడంలో చింతలవల్లి చేరిపోయి లాయరుబోర్డు కట్టాడు.

రాగానే ఊళ్లోని ఉద్రిక్తత కంటబడింది.

సుబ్బారాయుడూ చెంగల్రావూ కొత్త మనుషులేంగాదు శ్రీహరికి. బాగా తెలిసిన తన ఈడువాళ్లే. ఓ సెంటు స్థలం గురించి ఊరంతా రెండుగా చీలడం అన్యాయమనిపించింది. మొండిగా ఆక్రమించేసి గొడ్లు కట్టేస్తే లబోదిబోమనాలిగాని ఏదో జాతీయజెండా కోసం, స్థలాన్ని జాతికి అంకితం చేసినపుడు చెంగల్రావు ఎందుకంతగా మూర్ఖంగా గింజుకొంటున్నాడా అని పించకపోలేదు మొదట్లో...

కొద్దిరోజుల్లోనే ఆ తగాదావెనక గూడు కట్టుకొని వున్న రాజకీయాలు శ్రీహరి బుర్రకు బోధపడ్డాయి. 'హమ్మ సుబ్బారాయుడూ' అనుకొన్నాడు.

చెంగల్రావుకు శ్రీహరిరాక మునిగే వాడికి గడ్డిపోచదొరికి నట్టయింది. న్యాయం తన వైపునే ఉందని తెలుసుగాబట్టి శ్రీహరి లాంటి ముక్కుసూటి లాయరు తన కొమ్ము కాస్తే బజారున పడ్డ తన పరువును ఎలా గోలా తిరిగి దక్కించుకోవచ్చనిపించింది. అలనాటి కరిరాజులా సుబ్బారాయుడి మొసలి పట్టులోంచి తనసెంటు భూమిని ఎలాగైనా తప్పించమని శ్రీహరిని శరణు వేడాడు.




సుబ్బారాయుడు అది గ్రహించాడు. అతనికి శ్రీహరి సత్తాతెలుసు. పెట్టమని షిలా కనిపించే శ్రీహరి కొరుకుడు పడని గట్టి పిండమని తెలుసు. అల్లాంటి శ్రీహరిని భేషరతుగా వైరి పక్షంలోకి పంపేసే దురభిమానసుయోధనుడుగాడు సుబ్బారాయుడు. అంచేత అట్నుంచి నరుక్కురావడం మొదలెట్టాడు.

"ఈ విషయంలో నేనూ మొండి పట్టు పట్టను. చెంగల్రావు సెంటుస్థలం కోసం ఊరంతా అల్లకల్లోలం చేసేస్తున్నాడు. మీరే పూర్వాపరాలు ఆలోచించి మధ్యవర్తిగా వ్యవహరించి తీర్పు చెప్పండి" ప్రతిపాదించాడు సుబ్బారాయుడు.

జాతికి అంకితం చేసిన జెండా క్రమానా సెంటుస్థలాన్నీ తిరిగి చెంగల్రావుకు చెందేలా చేయడం- న్యాయం సంగతి ఎలా వున్నా-సాక్షాత్తూ ఆ శ్రీహరికి కూడా సాధ్యంగా

దని సుబ్బారాయుడి నమ్మకం. అందుకే అంతలౌక్యంగా ఆ ప్రతిపాదనచేసాడు. అసలది చెంగల్రావును మరింక ఎప్పటికీ లేవకుండా దెబ్బగొట్టగల పాచిక అనీ, ఈ ఒక్క ఎత్తుతో తాను అందరి ముందరి కాళ్లకూ బంధాలు వేసేయగలిగాననీ తెగ మురిసిపోయాడు సుబ్బారాయుడు.

శ్రీహరి సుబ్బారాయుడి ప్రతిపాదనను గుడ్డిగా నమ్మేయలేదు. అతనికి సుబ్బారాయుడి లౌక్యం గురించి అనుమానాలు వున్నా తన శక్తి యుక్తులమీద తనకున్న నమ్మకంతో సుబ్బారాయుడి మాటవొప్పకొని మధ్యవర్తిత్వానికి అంగీకరించాడు శ్రీహరి.

* * *

రాబోయే మధ్యంతర ఎన్నికలకు పూర్వరంగం సిద్ధంచేయడంకోసం శంకర్రావు చింతలవల్లివచ్చి ట్రావెలర్స్ బంగళాలో వుంటున్నాడన్న వార్త వచ్చింది.

ఊరుని అతలాకుతలం చేస్తోన్న ఈ సమస్యను శంకర్రావు ఊళ్లో వున్నపుడే చర్చించి పరిష్కరిస్తే బావుంటుందనిపించింది శ్రీహరికి

చెంగల్రావునూ, సుబ్బారాయుడ్నీ, ఊళ్లోని మరో నలుగురు పెద్ద మనుషుల్నీ టీటీకి పిలిపించాడు. తమంతా ఓ రెండు మూడు గంటలు చర్చించి ఓ పరిష్కారానికి వచ్చేటట్టూ, దాన్ని ఎమ్ పీ గారికి చెప్పి ఆయన ఆమోదం కూడా పొంది వెంటనే అమల్లో పెట్టేటట్టూ ఓ ప్రణాళిక వేసాడు శ్రీహరి.

సుబ్బారాయుడి గుండెల్లో గుబులు మొదలయింది. శ్రీ హరి చేయగలిగిందేముందిలే అనుకొని ఎమ్ పీ గారిని సంప్రదించకుండానే శ్రీహరి మధ్యవర్తిత్వం ప్రతిపాదన చేసాడు సుబ్బారాయుడు. చూస్తోంటే ఇపుడు శ్రీహరి ఏదో పితలాటకం పెట్టేలా ఉన్నాడనిపించింది. భయంభయంగానే శంకర్రావు చెవిన వేసాడా సంగతి.

"ఇంకా మధ్యవర్తిత్వమూ, పరిష్కారమూ అంటావేమిటయ్యా?! ఇంకా ఎందుకామంతనాలూ?" విసుక్కొన్నాడు శంకర్రావు.

మొత్తానికి మీటింగు మొదలయింది.

"విషయం సెంటు భూమి గురించి గాదన్నది స్పష్టం. ఇందులోకే దురదృష్టవశాత్తూ చెంగల్రావుగారిదీ, సుబ్బారాయుడిగారిదీ పరువూ ప్రతిష్ఠా ఇరుక్కుపోయాయి. స్థలం తనకు గాకుండాపోతే చెంగల్రావుకు నామర్దా. తిరిగి అప్పజెప్పమంటే రాయుడికి అప్రదిష్ట! పైగా జాతికి అంకితం అన్న సెంటిమెంటొకటి వుంది గాబట్టి ఇందులో ఊరిజనాల సెంటిమెంటూ పీటముడి పడిపోయివుంది..."

"అంచేత నాదో ఆలోచన. ఆ స్థలంలో జెండా తొలగించి లైబ్రరీగడదాం. ఎవరి పరువువాళ్లదగ్గరే వుండిపోతుంది. ఒకవేళ చెక్కుచెదరినా ఇద్దరికీ ఒకేరకంగా చెదురుతుంది గాబట్టి చెల్లుకుచెల్లు. జెండా కన్నా లైబ్రరీ జాతికి మిన్న అన్నమాట మీరంతా ఒప్పుకొంటారనుకొంటాను."

"ఏ రాయి అయితేనేమి పళ్లూడగొట్టుకోవడానికి" నసిగాడు చెంగల్రావు.

"అదెలా కుదురుద్ది? ఎత్తిన జెండా దించడం ఎమ్పీ గారికి నామర్దాగాదూ" పాయింటు లేవదీసాడు సుబ్బారాయుడు.

"అల్లా అయితే మీ ఇంటి కప్పు ఊడదీసి అక్కడ జెండా కట్టి ప్రధానమంత్రితో ఎగరేయించండి. పరాయివాళ్ల స్థలంలో జెండా వందనాలు చేసి ఎమ్పీ గారికి నామర్దా అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతారేమిటే? ఏవిటా గడుసుదనం" అంటించాడు వచ్చిన ఓ పెద్ద మనిషి.

సుబ్బారాయుడికి తగ్గక తప్పలేదు. శ్రీహరి పెట్టిన న్యాయమైన మెలికలో చిక్కడక తప్పలేదు. చివరికి వెళ్లి ఎమ్పీ గారి చెవిన ఆ పరిష్కార మార్గం గురించి చెప్పకతప్పలేదు.

'ఎవడయ్యా ఈ బోడి సలహా ఇచ్చిన చెట్టి కిందప్లీడరూ' ఖంగున మోగింది శంకర్రావుగొంతు.

* * *

శ్రీహరి మనస్సు దహించుకుపోయింది.

తాను చూడ్డానికి బక్కగా పల్చగా పీనుగ్గు మస్తాలా వుండే మాట నిజమే. లా చదవడం మొదలెట్టిన దగ్గర్నించీ ఆ చెట్టు కిందప్లీడరు అన్నమాటంటే భయం ఎలర్జీ. తనను జనాలు ఆ గాటను కట్టేయకుండా ఎంతో జాగ్రత్తపడి శ్రమించి తనకంటూ ఓ కీర్తిసౌధాన్ని నిర్మించుకొన్నాడు. ఆ సౌధాన్ని ఒకే ఒక్క మాటలో కూలదోసాడు ఈ ఎమ్ పీ శంకర్రావు.

బయటకు వెళ్లడం మానుకొన్నాడు శ్రీహరి అడపా దడపా బందరు వెళ్లిరావడం విని ఊళ్లో కనబడటం మానేసాడు.

'మొహం చెల్లక' అనుకొన్నారంతా చెంగల్రావుకు తనకున్న ఒక్క ఆధారమూ నేలకూలినట్టనిపించింది. శ్రీహరి ఇంటి చుట్టూ తిరిగాడు. కలవడమే కష్టమయింది. ఓ రోజు కలిసినా శ్రీహరి ఉలుకలేదు, పలకలేదు!

చెంగల్రావు ఓపికనశించింది. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం కోల్పోయాడు. మర్యాదను మరచి శ్రీహరితో మాట మిగిలాడు చెంగల్రావు. నీలాంటి లాయర్ని నమ్ముకొని తనకున్న ఆ కాస్త పరువూ గంగలో కలుపుకొన్నానన్నాడు. న్యాయం దిట్టంగావున్న కేసును పట్టి గెలిపించనేని వాడిని నువ్వేం న్యాయ వాదివయ్యా అని విలదీసాడు.

శ్రీహరి ఉలకలేదు, పలకలేదు.

ఈసారి ఊరివారికి మొహం చాటేయడం చెంగల్రావు వంతయింది.

గర్వాన్నీ సంతోషాన్నీ కష్టపడి అదిమిపెట్టుకొని ఊళ్లో దిగ్విజయంగా కలదిరిగాడు సుబ్బారాయుడు. ఊళ్లో ఏ మూలనుంచైనా కనిపించే ఆ మూడురంగుల జెండా తన పరువుప్రతిష్టల విజయకేతనంలా కనిపించసాగింది సుబ్బారాయుడికి.

* * *

ఆ వేసవి కాలపుటుదయాన మామూలుకన్నా ముందే చింతలవల్లి వేడెక్కింది!

పలుగూ పారలతో జెండా దిమ్మను పడదోస్తున్న వారెవరూ?! బందరునుండి దిగుమతి చేసుకొన్న తవ్వడం పనివారు!

ఆనాటి దాకా ఆ దిమ్మను రక్షించడంకోసం అహర్నిశలూ కాపలా కాస్తోన్న స్థానిక రక్షక భటులు ఇప్పుడా పడగొట్టడాన్ని ప్రజలు అరికట్టకుండా శ్రమిస్తున్న దెందుచేతా?! సాక్షాత్తూ సర్కిలినస్పెక్టరే అందుకు పూనుకొని ఉన్నారు గాబట్టి.



హాస్యనటుడు లంక సత్యం, మరో హాస్యనటుడు శివరావుని "ఒరేయ్ ఓ పది రూపాయలుంటే అప్పివ్వరా! బెజవాడ వెళ్లిరాగానే ఇచ్చేస్తాను" అన్నాడు.

శివరావు పర్స్ తీసి పదిరూపాయిల నోటు లంక సత్యానికి అందిస్తూ ఇదిగో తీసుకోరా! మరయితే బెజవాడ నుంచి ఎప్పటొస్తావ్" అనడిగాడు.

సత్యం ఆ నోటును జేబులో వేసుకొని "అసలు బెజవాడ వెళ్ళేదెవడు - రావడానికి" అని చక్కా లేచి వెళ్ళిపోయాడు.

మేడిశెట్టి

తెల్లవారకముందే రంగస్థలంచేరుకొని ఆ పోలీసాఫీసరుతోపాటు పనిని పర్యవేక్షిస్తున్నదెవరూ?! తవ్వకం పనివాళ్లనూ, పోలీసాఫీసరునూ రాత్రికి రాత్రి బందరునుంచి పమీకరించితెచ్చిన లాయరు శ్రీహరి!

దూరంగా చేష్టలుడిగి విలువుగుడ్లేసుకొని చూస్తూ నిలబడిపోయిన సుబ్బారాయుడ్ని అరికట్టిన దేవిటీ?! శ్రీహరి చేతిలోని కోర్టు ఆదేశాల కాగితాల కట్ట.

ఆ కాగితాల కట్టలో ఏముందీ?! జెండా స్థలాన్ని చెంగ్రలావుకు అప్పగించమన్న కోర్డు ఆర్డరు!

కోర్డు ఆ ఆర్డరు ఎలా ఇచ్చిందీ?!

సింపుల్. చాలా సింపుల్

జిల్లా జడ్జిగా స్థానిక రాజకీయాలతో బొత్తిగా పరిచయంలేని నెల్లూరు ప్రాంతపు మునిరెడ్డిగారు రావడం గమనించాడు శ్రీహరి. తన లాయరు బుర్రకు పని పెట్టి సుబ్బారాయుడి పార్టీలోని ప్రతికక్షి సుందర్రావును దువ్వాడు. సుబ్బారాయుడు జీవితంలో కోలుకోలేనంతటి దెబ్బగొడదాం. .. నూకలు పెడతా మేకలు కాస్తావా అన్నాడు శ్రీహరి సై అన్నాడు సుందర్రావు.



"మీ హీరోయిన్ లావు బాగా తగ్గడానికి మందు పుచ్చుకుంటున్నదిట! ఎట్లా వుంది" అనడిగాడు నిర్మాత.

వారం రోజుల్నుండీ అసలామె కంటికే కనపడ్డంలేదు. అన్నాడు మరో నిర్మాత తలపట్టుకుంటూ. మేడిశెట్టి

కోర్టు గుమస్తాలనూ జవాన్లనూ మంచి చేసుకొన్నాడు.

చిన్నగా జిల్లాకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ పిటీషన్ పడేసాడు.

చింతలవల్లి గ్రామంలో రామాలయం పక్కన సదరుస్థలంలో సుందర్రావు తమ పార్టీ ప్రయోజనాలకోసం అన్యాయంగా రాత్రికి రాత్రికి జెండా ఎత్తించాడనీ, ఆ చర్యవల్ల స్థానిక జనానీకంలో విపరీతమైన అలజడీ ఆందోళనా కలిగి ఊళ్లోనూ, చుట్టు పక్కలా శాంతి భద్రతలు కరువయ్యానీ అంచేత ఆ జెండాను వెంటనే తొలగించి ఊళ్లో శాంతిని మళ్లీ నెలకొల్పవలసిందనీ కోర్టువారిని వేడుకొన్నాడు శ్రీహరి.

తన లాయరు పలుకుబడిని ఉపయోగించి ఆ కేసు వెనువెంటనే విచారణకు వచ్చేలా చూసుకొన్నాడు. సుందర్రావుకు సమన్లు వెళ్లాయి. వచ్చి బోనెక్కాడు. ఆ సంగతి మూడో కంటికి తెలియకుండా జాగ్రత్త పడ్డాడు శ్రీహరి.

పొరపాటున తానాస్థలంలో జెండా స్థాపించినమాట నిజమేననీ, అందుకు దాను ఎంతగానో చింతిస్తున్నాననీ, తప్పు దిద్దుకోడానికి సిద్ధంగా వున్నాననీ, అపరాధ పరిహారం కోసం కోర్టువారు ఏ శిక్ష విధించినా భరిస్తాననీ విన్నవించుకొన్నాడు సుందర్రావు.

అయిదువందల జరినామా అన్నారు కోర్టువారు.

వెంటనే కట్టేసాడు సుందర్రావు

జెండాను కొట్టేసి జాగాను చెంగ్రలావు చెందేలా చూడవలసిందిగా వెంటనే ఆర్డరు వేసారు. కోర్టువారు?!

రిచర్డ్ డొనర్ సృష్టించిన ఘూపర్మాన్

